# కన్నీళ్ళొచ్చేయి

వందపై చీకటి సంవత్సరాల
వెనక
మల్లెల మేడ
వెన్నెల గదిలో
ఇంద్ర ధనసు
మంచు తెరలలో
సితారు జాజుల
సన్న జల్లులో
పూరి మొగాడూ
నిండైన మనిషిగా
అతనూ,

బంగారుకొమ్మ కొసని
పూసిన ఆణి ముత్యంలా
విశాలాక్షి
ఉన్నప్పుడు

"యీ పువ్వుల పూజలు ఎన్నాళ్ళో"
"యీ రంగుల పాటలు ఎన్నాళ్ళో"
అన్న శంకల మొసళ్ళు
తల ఎత్తక ముందే
పాటలు తెగి
పూజలు మండి

ముత్యాలముగ్గులు
మట్టిపాలై
నాన్న నెత్తుకుపోయేక
అప్పుల నక్కలు ఆరెకరాలూ
చీక్కుపోకా
మిగిలిన
అతనూ, విశాలాక్షీ
ఎండ కాల్చిన
వెన్నెల ముత్యాల్ని
గుడ్డి పూసలుగా
చూసుకొని
పుచ్చిన కోరికల్నీ
చావని ఆశల్నీ
పాత పోపుల డబ్బాల
కెత్తుకొని
పట్నం కొట్టుకుపోతూంటే
"నన్ను పెళ్ళాడినందుకు...."
అనడిగే లోగానే
చెంపని పూసిన రోజా
నతని నోటి కడ్డంపెట్టి
'మీతో నరకం స్వర్గ తుల్యం'
అన్న హామీ యిచ్చి
'కష్టాలు కలకాలం వుండవ్'
అన్న ఆశ
ఆమె రగిల్చినప్పుడు కూడా
అతనికి
ఃఖం వచ్చింది

కాని
కన్నీ ౘ్రాలేదు.

*        *        *

అసలు కవిత్వం
అరటావు అణాకి
మనిషి మాంసం
ఆడదా నెతు అరణాలకీ
అద్దెకు దొరికే రోజుల్లో
అతని నౌకిరీ
పుల్లలేని
పాత గొడుగనీ
వాళ్ళ యిల్లు గృహం కాదనీ
పాత చింకి కొంపనీ
వాళ్ళ బతుకులు జీవితాలు
కావనీ
చైతన్యంవున్న చావులనీ
వాళ్ళు దేవుడు పుట్టించిన
మనుషులు కారనీ
పిశాచాల యాగంలో
సమిధలనీ
వాళ్ళ బండెప్పుడూ ఓడవదనీ
వాళ్ళ కావడి
రెండు కుండల్నిండా
కష్టాలేననీ
తెలియక
ఆమె అన్నమాటలు
రెక్కల తేళ్ళయి

అతని మనసు కుట్లినా
శరత్తు ముందుందని
        యీ ముప్పై ముళ్ళ
        శిఖరాల్లో
ఆశలు కాలి
అగ్గిలు ఆరి
వెలిసిన చీర పువ్వులా ఆమె,
పగిలిన పాతచెప్పులా అతనూ
        ఐనా
అతనికి దుఃఖం వచ్చింది
కాని
కన్నీర్రాలేదు

*        *        *

ఎదమీద కుంపట్లా
        ఎదిగిన
పాతికేళ్ళ శకుంతలకి
పెళ్ళీడు దాటిపోయిందని
ఆమెకే తెలిసిపోయినా
భరించక చేసేదిలేక
“యీ నిప్పులబాట ఎన్నాళ్ళు”
“యీ రేపు లేని చీకటీ ఎన్నాళ్ళు”
        ప్రభూ ?
        అన్న
అతనిదీ, విశాలాక్షిదీ
పలవరింతల ప్రార్థన
        ప్రభు
వినకపోతే

"ఇదా ! నీ యినుప శాసనం ?
నీ కంచుకాలు మామీదా ?"
అనడగలేక
నరెండర్రై పోయినప్పుడు
కూడా
అతనికి
దుఃఖం వచ్చింది
కాని
కన్నీ ౹్రాలేదు

*　*　*

మాసిన గోడలు యింకా మాసినట్లూ
ఉన్న కొద్దిపెంకులూ లేనట్లూ
ఉండే
తన కుక్కగది ఒకటికీ
కట్టాల్సిన అర్నెల్లద్దీ
తండ్రెంత చెప్పినా
అడగని
కొండ్రాలా వెంౕదు కడగడో
అతనికీ, శకుంతలకీ
తెలిసిపోయినా
అతనికి
దుంఖం వచ్చింది
కాని
కన్నీ ౹్రాలేదు

*　*　*

అ మధ్య
ఖరీదైన కొత్త సిగరెట్పెట్టేలా

కొండ్రలా వొచ్చి
సైకిలు గంట
ఇనప గజ్జెల్లా
మోగిస్తూ
శకుంతలని
విసిగిస్తుంటే
ఆమె జాకెట్టు
ఎక్కడ చిరక్కాడదో
అక్కడ చిరిగి
పాతికేళ్ళ యవ్వనం
యిరవై ఐదేళ్ళ దుఃఖంగా
పొంగినప్పుడు
మటం విప్పి ముందుకుసాగే
మచ్చల పాములా
కొండ్రావు చూపు కాటుకి
మానం చచ్చి
ప్రాణం మిగిలి
ఆతనూ, శంకుతలా
ఎంత ప్రార్థించినా
ఎంత అర్థించినా
భూదేవి
సవితి బిడ్డలు చేసి
ఒడి యివ్వక
'కొండ్రలా వ్వైధవ'
అని తిట్టే
అర్నెల్ల
అరత
వా
అద్ధె

అతనికి లేకపోయినప్పుడు కూడా
అతనికి
దుఃఖం వచ్చింది
కాని
కన్నీ ౖరాలేదు

* * *

"దీన్ని వీడు లేవదీసుకుపోతే"
"యీ పిల్లలు పిడగుపడి ఛస్తే"
అన్న పాడాలోచనలు
పాములై మనసుని కుట్టి
గరళం కళ్ళకి దిగి
ౖపేమ ద్వేషమై
ఆశ కి ఆవేశమై
తను తన పిల్లల్నే ఆదరించలేదని
తెలిసిన
శకుంతల
చీకట్లో ఒంటి నక్షత్రంలా
అతనింట్లో వున్నప్పుడు పెరట్లో
గజగజలాడినా
తర్వాతది
ఓణీలెవని
బడి మానేసి
పరికిణీలు కూడా
చాలవని తెలుసుకున్నా
తన బుసకి
కాటుకన్నా విషముందని
తెలియక, ఎదుర్రుపడ్డి

తన ఊపిరి సెగలో
మాడుతూ వున్నా
అతనికి
దుఃఖం వచ్చింది
కాని
కన్నీ ్రరాలేదు.

* * *

మొన్న
'నాన్న పెన్నిలు ...'
అని ఆఖరివా డడగబోతే
'పార్కరు పెన్నొద్దురా
........కొడకా'
అని అతను విసిరిన
తిట్టు
విశాలాక్షి ఎదలో పేలి
దుఃఖం
చీర చెంగు బిగించిన
నోట్లోంచి రాలేక
కళ్లలో నీరై
కారి
తనని
కాల్చినా అతనికి
దుఃఖం వచ్చింది
కాని
కన్నీ ్రరాలేదు

* * *

దగ్గరలేని విశాల
ఎండు గుండెలమీద

మీసాలు కలిసిన
జబ్బు పురుగులా
స్టెతస్కోపు పాకితేనే చూడలేని
తనని
మిషన్లూ, మందులూ
పనేచెయ్యని
ఎన్. జి. వో. క్లినిక్ తాలూకు
వచ్చేసినట్టు నటించే
డాక్టరు
P. A. view of chest
X—Ray తీయించమంటే
తనదగ్గిర ఎప్పుడూ వుండని
పదిహేన్రూపాయలూ
ఎప్పుడేనా వుంటే
విశాల ఎండు గుండెల్లో
ఏ జబ్బులేదో తెలుసుకుందుకి
X—Ray తీయించాలనుకొని
"ఎన్నాళ్ళీ రంగుల్లేని బతుకు?"
నరనరాన్నీ పీకి
రక్తంలేని మాంసాన్ని
మాంసం లేని ఎముకల్ని
నమిలి నమిలి
చంపక
ఒక్కవేటుతో
మమ్మల్నందర్నీ
రాల్చెయ్
స్వామీ!
నేను విన్లేను
విశాలదగ్గు

అన్న అతని
ప్రార్థన
యముడూ, దేవుడూ
ఒక్కలాగే యిగ్నోర్ చేసినా
అతనికి
దుఃఖం వచ్చింది
కాని
కన్నీళ్ళు రాలేదు

* * *

మూణ్ణెల్ల క్రిందట
కాజల్ పెట్టిన
కలువ కన్నెలా
తెల్లంచు చల్లచీర
కట్టుకొచ్చిన
కొండ్రావు చెల్లెల్ని
"ఖరీదెంత?"
అనడగకూడదనుకునే
తల్లీ కూతుళ్ళిద్దరు
వంతపాడి
"ముప్పయ్యా!" అన్న నిరాశ
"ముప్పైయ్యంటే ఎంత బావుణ్ణూ?"
అని విశాలాక్షి బైటపెట్టని
విచారం
రెండు గుండెల్నీ
నింపి
ఆ చీర

కాలం కొండచిలువ మ్రింగిన
ఎన్ని మధురాను భూతుల్ని
బైటకు తీసి
చెరిగిన విశాలాక్షి
నవ్వులు సరిదిద్దగలదో
అత నూహించుకున్నప్పుడు
అతని గుండెల్లో
నిప్పుల కవ్వం చిలికినట్టయినా
కూడా
అతనికి
దుఃఖం వచ్చింది
కాని
కన్నీర్రాలేదు.

* * *

ఆరాత్రి
"కార్లొద్దు, కనకం వద్దు
మణు లొద్దు, మాన్యా లొద్దు
సిరు లొద్దు, సింగారా లొద్దు
జన్మలో
ఒక్కటంటే ఒక్కటి
తెల్లచీర నల్లంచుది
అదైనా నూల్ది
ఒక్క చీర
కానేశక్తికి ప్రసాదించు
స్వామీ
అని
మనిషి కాదనేని
ప్రార్థన

అతను దేవుడ్ని
చేసుంటే
చంద్రుళ్లేని వెన్నెల్లా
చల్లగా
తామరలూ, కలువలూ కలిసి
కట్టినట్టు నిండుగా
విశాలాక్షి చెంతచేరి
"మణీ !"
అన్నప్పుడు
ఎప్పుడో మధురస్వప్నంలో
ఎవరో తీయగా పాడిన పాట
మళ్ళీ విన్నట్టయి
చెదపట్టిన స్మృతుల పుస్తకంలో
ఒక పేజీ వెక్కిరించినట్టు
ఆగి
పెళ్ళయిన కొత్తల్లో
తను ఎక్కువగా కోరినప్పుడు
ఆమె తన నలాగే పిలిచేదని
గుర్తుకి వచ్చి,
"మసక చీకట్లో మణి అని
భ్రమించి
ముట్టుకుంటే
పామై నీ చేతికి
చుట్టుకున్నానా?"
అన్నాలోచ నొచ్చినప్పుడు
కూడా
అతనికి

దుఃఖంవచ్చి
కన్నీ ౣ్రాలేదు.

* * *

ఆ కాళ రాత్రే
"ఈ వేళ నీ పుట్టిన్రోజు
ఏమివ్వగలను
ఇది తప్ప"
అని ఆమె
ముద్దుతో
తన నుదురుకాల్చి
బైట
ఎదమీది కుంపటీ
వోణీల్లేని శారదా
లెక్కల్రాని కొడుకులూ
వున్నారని
పేవని తాడులా
విడి వెళిపోతే
బెడ్లైటు ఎర్రచీకటి
తన మనసుని
చుట్టి చుట్టి చంపేసినప్పుడూ
"విశాల దగ్గుతూనే వుంటుంది
పెద్దపిల్లకి పెళ్ళికాకుండానే వుంటుంది
వోణీల్లేని శారదకి పరికిణీలు చిరుగుతూనే
వుంటాయి
తర్వాత వాళ్ళకి లెక్కల్రాకుండానే
వుంటాయి
తెల్ల చీర తను కొన్లేకుండానే వుంటాడు"
అన్న ఆలోచనల్లు

గుండెని కోస్తూవుంటే
"యీ కతుల పర్వతం
నే నెక్కలేను
యీ విషసముద్రం
నే నీదలేను
యీ నిప్పులదారి
నే న్నడవలేను
మాకు, చావు
నిండుగా జీవిత ధ్యేయంలా
చల్లగా తీరిన కోరికలా
వుంటుంది
మమ్మల్ని
కత్తెర బోనులో
నొక్కడం
నీ లీలా స్వామీ"
అని ప్రార్థించినప్పుడు
కూడా
అతనికి
దుఃఖం వచ్చింది
కాని
కన్నీ రాలేదు.

*　*　*

ఆశ్రమర్నాడు
మొన్న కాలని శవంలా
రేపటి జబ్బుకి ముందొచ్చే మూలుగులా
కాకుండా
అతను
ఒక భర్తగా

ఒక తండ్రిగా
ఒక మొగాడుగా
నిద్రలేచి
పోయీ లోగా ఒక్క మంచిపని
చేస్తానన్న నమ్మకంతో
ఆఫీసులో
ఆగని ఉసలాటి ఫేను చప్పుళ్లో
కాఫీకి అరిచే పేగులు
తనవి కావనుకొని
కాల్చే కొద్ది చౌకబారు సిగరెట్లూ
యింకా కొద్దిచేసి
రథసప్తమినా డొచ్చే
విశాల పుట్టిన్రోజుకి
కొండ్రావు చెల్లెలు చీరలాంటిది
పట్నంలో
'ఇంగ్లీషు డ్రెస్ హౌస్'లో
'మూన్ డ్రీమ్ శారీ'
ఖరీదు 'ముప్ఫయ్యేడు'
కొండానికి
మూణెల్లో
మూడు పదులు మిగిల్చినప్పుడు
అనిర్వచనీయమైన సంతృప్తితో
కూడా
అతనికి
దుఃఖం వచ్చింది
కాని
కన్నీళ్ళ్రాలేదు

పుట్టిన్రోజు ముందునాడు
పనిమీద పట్నం పంపించిన
ఆఫీసర్ని ఆశీర్వదిస్తూ
అడవి మృగాల మెరిసే కళ్ళలా
వెలిగే పట్నపు లైట్ల
మధ్య చీకట్లో
'ఇంగ్లీషు డ్రెస్ హౌస్' చేరుకొని
షో కేస్లో
తెల్లదొర మట్టిశవంబొమ్మ
శాపం చూపు తగలకుండా
షాపులో కెళ్ళి
అరవ అతివ ముక్కుపుడకలో
మూరెడు ట్యూబులైటూ గుచ్చుకోకుండా
వంగి, వదిగి
దీనంగా, దైన్యంగా
హేయంగా
"తెల్లదొరలు మళ్ళీ వచ్చేవరకూ
యీ తెల్లముఖాలకి అమ్మడం"
తన శాపభాగంగా అంగీకరించిన
సింధీ షాపువాడి
నవ్వని నవ్వుల విషం
తట్టుకొని
అతను వేసిన చీరల మేట్లోంచి
తన క్కావలసిన
తెల్లచీర కొనుక్కొని
బైటపడి
సముద్ర పొడ్డున
కూర్చున్నప్పుడూ,

నల్ల మేఘాల్లో మెదిలే చంద్రుడు
అప్సరస జుట్టుముడిలో
వెండిపువ్వులా మెరిసి
తనమీద
ముత్యాలవాన కురిపించినప్పుడూ,
ప్రియుడికోసం పరచిన పైటలా
సముద్రం తెల్లకెరటాలని పరచినప్పుడూ
"రేపు నాకూ్కడా........
అన్న ఆశ విరిసినప్పుడూ."
ఆఖరి బస్సులో
తిండి తినని నిండు కడుపుతో
విరిగిన కల అతికిన సంతోషంతో,
తనకి
దొరికిన దంతబొమ్మకి
ఉల్లిపొర కాగితం
కొనగలిగినందుకూ
నిజం దేవుడి పాదాలదగ్గర
నూనె దీపం వెలిగించగలిగినందుకూ,
ఆత్మ విశ్వాసంతో
దేశం మంచిదనీ
దేవుడు కరుణామయుడనీ
భక్తి విశ్వాసాలతో,
రేపొ్పద్దున స్నానం చేసేక
విశాలని సర్‌ప్రైజు చెయ్యవలసిన
చీర
గోడ మేకుని జూట్ హేండుబేగులో
వేలాడుతూండడం
చూస్తూ పడుకున్నప్పుడు కూడా

నిండు కోరిక
తీరని ఆనందతో
అతనికి
దుఃఖం వచ్చింది
కాని
కన్నీ ౯్రాలేదు.

* * *

ఆ మర్నా డుదయం
విశాల పెరట్లో స్నానం
చేస్తున్నప్పుడు
అతను
కాలెండరు దేవుడి
కాగితపు నవ్వులో
'ఇంగ్లీషు డ్రెస్ హౌస్'
కవరు చింపగానే
హృదయం చిరిగినట్లయి
దాన్లోంచి పా మొచ్చినట్టయి
అతను విసిరేస్తే
కుక్కి మంచంమీద
పొరలు విప్పుకొని
పసుపులో ముంచిన
కళ్ళ కలక గుడ్డలా
కన్నెకన్నుకి కాటుక చెరిగి
కామెర పట్టినట్టు
అసహ్యంగా
పడుంది అతను ముందురాత్రి

షాపు ట్యూబులైట్లు
కళ్ళల్లో గుచ్చుకొని
రంగుల భేదం
తెలియక
కొన్న
పచ్చచీర

ఆ చీర కింద
పునిస్త్రీ శవం పడుకున్నట్లయి
అతనికి
కన్నీళ్ళొచ్చేయి.